సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
శనివారం 30 మార్చి 2024
పేజీలు : 8

# తాగునీటి ఎద్దడికి తావియ్యొద్దు

- మిషన్ భగీరథ సరఫరాలో అంతరాయం కలగొద్దు
- మూగజీవాల కోసం నీటి తొట్టెలు నింపాలి
- అధికారులకు జడ్పీ చైర్ పర్సన్ సునీతా మహేందర్ రెడ్డి ఆదేశం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్న్యూస్(మార్చి29): జిల్లాలో ఏ గ్రామంలోనూ తాగునీటి ఎద్దడికి తావివ్వకుండా అధికారులు చర్యలు చేపట్టాలని జడ్పీ చైర్ పర్సన్ పట్నం సునీతా మహేందర్ రెడ్డి శుక్రవారం జిల్లా పంచాయతీ, తాగునీటి సరఫరా అధికారులను ఆదేశించారు. వేసవి కారణంగా భూగర్భజలాలు అడుగంటాయని అన్నారు. ఈ నేపథ్యంలో గ్రామాల్లో మిగతా 2లో

# పదేళ్ల పాలనలో 'మోడీ'కి ఆశీర్వాదాలు

- కేసీఆర్‌కు ఛీత్కారాలు, చివాట్లు
- కొన్ని నియోజక వర్గాల్లో పోటీకి దిక్కు దివానం కూడా లేదు
- మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 29): పదేళ్ల పాలనలో మోదీని ఆశీర్వదిస్తుంటే.. కేసీఆర్‌ను, చివాట్లు, చీత్కారాలతో ఖతం చేశారని మల్కాజిగిరి పార్ల మెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. మొన్నటి వరకు అన్నింటిలో నెంబర్ వన్ బీఆర్ఎస్ చెప్పుకుందని, కానీ ఇప్పుడు ఆ పార్టీ తరపున పోటీ చేసేందుకు దిక్కు లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. వరంగల్ సీటు వద్దని పారిపోతున్నారు. ఉన్న నాయకులు మెల్లమెల్లగా జారి పోతు న్నార నిద్వ జమెత్తారు. పార్లమెంట్ ఈటల ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మల్కాజిగిరి అసెంబ్లీ నియో జకవర్గం బీజేపీ కార్యకర్తల సమావేశంలో రాజేందర్ పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ఊసరవెల్లిలా రంగులు మార్చుతుర్నారని దుయ్యబట్టారు. ప్రధాని మోడిని మా పెద్దన్న అన్న రేవంత్ ఇప్పుడెమో మోడీ గీడి అని మాట్లాడుతున్నాడన్నారు. రేవంత్ నువ్వు చిన్న మనిషివి బిడ్డ.. అధికారం మీ అమ్మ నాన్న ఇచ్చింది కాదు.. కేసీఆర్‌ను ఓడ గొట్టేందుకు ప్రజలు ఇచ్చిందని,మోడీని విమర్శించిన వాళ్ల గతి ఏమైందో.. నీకు అదే గతి పడుతుందని ఈటల ఆగ్రహం వ్యక్తంచేశారు. మొన్న చిన్న ఎన్నికలని కాంగ్రెస్‌కు ఓటు వేశామని, ఇప్పుడు పెద్ద ఎన్నికలు కనుక మోడికే వేస్తామని మల్కాజిగిరి ఓటర్లు అభయమిస్తుండడంసంతోషంగా ఉందన్నారు. తెలంగాణఉద్యమకారుల్లరా .. నాతోపాటు పనిచేసి ననాయకుల్లారా.. తెలంగాణ, దేశాభివృద్ధికోసం బీజేపీకి ఓటు వేయాలని విజప్తిచేశారు. కాంగ్రెస్ పుట్టిన యూపీలో ఆ పార్టీఅడ్రస్ గల్లంతైందని, ప్రపంచ దేశాలు మళ్ళీ మోడీయే ప్రధాని అవుతారని నమ్ముతున్నట్లు చెప్పారు.ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన ప్రధాని మన నరేంద్ర మోదీ అని పేర్కొన్నారు. మోదీహయాంలో12 కోట్ల టాయిలెట్స్‌కట్టించారన్నారు. ఈ పదేళ్ల కాలంలో బాంబుల మోతలు లేవు.. తెగిపడ్డ శరీరాలు లేవన్నారు. పుల్వామా దాడి చేస్తే.. సర్జికల్ సెక్ చేసి బదలా తీర్చుకున్నారని వెల్లడించారు. ఇప్పుడు మేడ్ ఇన్ ఇండియా నినాదం కాదు విధానం అని స్పష్టం చేశారు. డబ్బు మద్యంకి పాతర వేయాలని, ధర్మాన్ని గెలిపించాలని ఈటల పిలుపు నిచ్చారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు, ఆర్కే శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ వెంకటేష్, గోలీ మధుసుదన్ రెడ్డి, వీకే మహేష్, వేణుగోపాల్ రెడ్డి, కార్పొరేటర్లు శ్రవణ్, సునీత, టీమ్ సాయి, భాను ప్రకాష్, గిరి వర్ధన్ రెడ్డి, శ్రీనివాస్,ప్రసన్న, వాసం శెట్టి శ్రీనివాస్, నరసింహా గౌడ్, వద్ది సుబ్బారావు, ప్రీతం రామకృష్ణ, మరి పడిగే జగదీష్,గణేష్,లక్ష్మణ్ గౌడ్ లు పాల్గొన్నారు.



# చౌదరిగూడ గ్రామంలో ఫిరంగి నాలాను మింగేస్తున్నారు

- శంషాబాద్ మండలలో కనుమరుగు దశకు చేరిన ఫిరంగి నాలా
- చౌదరిగూడలో రెండు కిలో మీటర్ల పొడువు నాలాలో తవ్వకాలు
- సొంత కంపెనీల కోసం నాలాను పూర్చి దారుల నిర్మాణలు
- ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు స్పందించక పోవడమేంటి...?



శంషాబాద్, మేజర్న్యూస్ (మార్చ్ 29) : నిజాం కాలంలో బహుళార్ధ సాధక ప్రయోజన కారిగా సాగు,తాగునీటి అవసారాల కోసం నిర్మతమైన ఫిరంగినాలా, చందనవెల్లి గ్రామం నుండి ప్రారంభమై రామాంజాపూర్ చౌదరిగూడ శంషాబాద్ ఇలా ఎన్నో గ్రామాల మీదుగా పయనిస్తు ఇబ్రాహీం పట్నం చెరువులో కలుస్తుంది. ఫిరంగి నాలా ఎన్నో గ్రామాల భూములకు సాగు,తాగు నీటి అవసరాలను తీర్చే వరదాయినిగా పేరుగాంచిన ఫిరంగినాలా నేడు నగరీకరణ అభివృద్ధి మాటున అధికారుల నిర్లక్ష్యం వల్ల భూ భకాసురుల మిగతా 2లో



# రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం ఖాయం : జిల్లా అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి



మహేశ్వరం ,మేజర్ న్యూస్ (మార్చి 29): రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం ఖాయామని రంగారెడ్డిజిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి అన్నారు.శుక్రవారం తుక్కుగుడా మున్సపాలిటీ కేంద్రంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి జి.రంజిత్ రెడ్డి మహేశ్వరం ఇంచార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి విచ్చేసినారు. ఈ సమావేశం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి అధ్యక్షత వహించిన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ఇప్పటికే ప్రజలు దేశ వ్యాప్తంగా గత పదేళ్లలో బీజేపీ దోపిడీ పాలన తో విసిగి పోయారని, ఆ క్రమంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ ని చేవెళ్ల తో పాటు దేశ వ్యాప్తంగా భారీ ఆధిక్యత తో గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. తప్పుడు వాగ్దానాలతో , ప్రజల ఆస్తులను భారీగా కార్పొరేట్లు కు దోచిపెట్టిన విషయాన్ని ప్రజలు గమనిచారని తెలిపారు. చేసిన అభివృద్ధిని చెప్పుకోలేని స్థితి లో ఉన్నారు ఇటు రాష్ట్రం లో బి ఆర్ ఎస్, దేశం లో బీజేపీలు ఉన్నాయని తెలిపారు. అదే క్రమం లో గడచిన మూడు నెలల్లో నే కాంగ్రెస్ ఇచ్చిన మహిళల ఉచిత బస్ ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు మహాలక్ష్మి, రైతు భరోసా,ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు, యువ వికాసం, హామీల నేరవెర్పుకు చిత్త శుద్ధితో కృషి చేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తిన్నారని రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి అన్నారు. ఇక బీజేపీ విష యానికి వస్తే దేశాన్ని అన్ని రంగాల్లో బ్రష్టు పట్టించి చివరికి చేసిన అభివృద్ధి చెప్పుకోలేక మతం పేరుతో ఓట్లు అడుక్కునే నీచ స్థాయికి దిగా జారడం శోచనీయం అన్నారు.కనుక ఈ విషయాలను కార్యకర్తలు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్ళి, ప్రతి ఓటును అభివృద్ధి చేసే కాంగ్రెస్ కు చేరేలా కష్టపడి పనిచేయాలని కోరారు.కష్టించి పనిచేసే ప్రతి కార్యకర్త వెనుక తాను అండగా నిలబడతా నని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి మేయర్ చిగురింత పారిజాత నరసింహ రెడ్డి ,జడ్పీ చైర్మన్ తీగల అనిత హరినాద్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి ,దీప భాస్కర్ రెడ్డి ఏనుగుల జంగారెడ్డి , కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పిరియడ్ విధానాన్ని రద్దు చేసి 12 నెలలకు కన్సాలిడేటెడ్ జీతం ఇవ్వాలి



## తెలంగాణ రాష్ట్ర డిగ్రీ గెస్ట్ లెక్చరర్ అసోసియేషన్ నేతల డిమాండ్

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని 145 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్ లెక్చరర్లుగా పనిచేస్తున్న 1600 మందికి పిరియడ్ విధానాన్ని రద్దుచేసి 12 నెలలకు కన్సాలిడేటెడ్ జీతం ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర డిగ్రీ గెస్ట్ లెక్చరర్ అసోసియేషన్ నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం బషీర్బాగ్, ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొర్రా ఈశ్వర్ లాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ దగ్గు నాయక్ ,కోఆర్డినేటర్ డాక్టర్ బుచ్చిపాల్ రెడ్డి ,వర్కింగ్ అధ్యక్షులు డాక్టర్ హాఫీజ్ మహమ్మద్ లతో కలిసి మాట్లాడారు. తాము 12 నెలలు పని చేస్తున్న జీతం వచ్చేది ఆరు నెలలకు మాత్రమే అని వాపోయారు. ఈ వ్యవస్థ ప్రారంభమైన 2009 నుంచి తమకు ఉద్యోగ భద్రత, జీతభత్యాలు సక్రమంగా లేవని వెల్లడించారు. యుజిసి నిబంధనల ప్రకారం 12 నెలలు ఇవ్వాల్సి ఉన్నా ,తమకు పిరియడ్ వైస్ గా రూ. 390 మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. సుప్రీం కోర్ట్ గైడ్లెన్స్ ప్రకారం పీరియడ్ కు రూ. 1500 ఇవ్వాలని ఉన్న, రాష్ట్ర ప్రభుత్వం చెల్లించడం లేదని చెప్పారు. విద్యాశాఖ తమతో వెట్టిచాకిరి చేయిస్తూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదని ధ్వజమెత్తారు. 2023 శాసనసభ ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ తమకు 50 వేల కన్సాలిడేటెడ్ జీతం ఇస్తామన్న హామీని వంద రోజులు గడిచిన నెరవేర్చక పోవడం తమను బాధిస్తుందని వాపోయారు. తమ హామీని నెరవేర్చాలంటూ మంత్రి శ్రీధర్ బాబును, ప్రొఫెసర్ కోదండరామును కలిసిన తమ సమస్యకు పరిష్కారం ఇంతవరకు లభించలేదని గుర్తు చేశారు. ప్రస్తుతం పని చేస్తున్న తామందరిని ఆటో రెన్యువల్ తో సర్వీసును కంటిన్యూ చేయాలని, ప్రభుత్వ హామీ మేరకు 50 వేల వేతనంతో పాటు 12 నెలలకు ఇవ్వాలని, తమను కాంట్రాక్టు ఎంప్లాయిస్ గా కన్వర్ట్ చేయాలని, ట్రాన్స్ఫర్స్ లేదా ప్రమోషన్ తో డిస్టర్బ్ అయిన తమకు ప్రత్యామ్నాయం చూపాలని, ఇ హెచ్ ఎస్ మరియు ప్రమాద బీమా పాలసీ రూ.10 లక్షలు అమలు చేయాలని ఈ సందర్భంగా తీర్మానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు డిగ్రీ గెస్ట్ లెక్చరర్ల సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కోశాధికారి పి నరేష్, మహేందర్, శివుడు, ప్రభాకర్, కర్ణాకర్, లక్ష్మణ్, రాకేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చౌదరిగూడ గ్రామంలో ఫిరంగి నాలాను మింగేస్తున్నారు





**మొదటిపేజీ తరువాయి...** కోరంలో చిక్కి కనుమరగౌతోంది. శంషాబాద్, సాతాంరాయ్ లాంటి ప్రాంతాలలో పూర్తిగా కబ్జాకు గరై అతిమ దశకు చేరుకుంది. గతంలో ప్రభుత్వాలు చర్యలు చేపిట్టినా ఆగడాలకు అడ్డుకట్ట వేయలేక ఫలితం లేకపోయింది. ఈ నాలా శంషాబాద్ మండల పరిధిలోని అధిక భాగాం పయనిస్తుంది. మండల పరిధిలోని చౌదర్గూడ గ్రామంలో కొందరు గిడంగులు నిర్మాణంలో భాగంగా ఫిరంగి నాలాను కబ్జాచేసి పూర్చి 10 అడుగులలోతు గుంతలు త్రవ్వి తమ భూమిలోనికి నీరు రాకుండా నాలాను పూర్తిగా ధ్వసంచేసి వంతెనలు నిర్మిస్తున్నారు. ఈ విషయాన్ని గ్రహించిన చూదర్గూడ గ్రామస్తులు సీపీఎం పార్టీ బృందం నీటిపారుదల శాఖ సంబందిత అధికారులకు ఫిర్యాదులు సమర్పించారు. అధికారులు ఘటనా స్థలాన్ని పరిశీఇలంచారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి నీరటి మల్లేశ్ మాట్లాడుతు.... భూబకాసురులు, కబ్జాదారులు, రియలెస్టేట్ వ్యాపారులు గతవైభవ చరిత్రగల పిరంగి నాలాను కబ్జా చేస్తున్నారు. చౌదరిగూడ గ్రామంలో రెండు కిలోమీటర్ల పొడవున త్రవ్వి తమ సొంత కపెనీలకు దారులు నిర్మించుకుంటున్నారన్నారు. ఈ కంపెనీలు అమెజాన్కి సంబందించినవని తెలుస్తోందన్నారు. ఇంతపెద్దైతున్న నాలా పూర్తిగా కబ్జా అవుతుంటే సంబందిత అధికారులు చూసీచూడనట్టు వ్యహరించడం ఏమిటని ప్రశ్నించారు. కబ్జాదారులపై కఠిన చర్యలు చేపట్టి రిమాండ్కు పంపాలని సీపీఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఇలాగే వదిలితే ఫిరంగినాలు మురికిగామారి చౌదరిగూడ గ్రామానికి ప్రమాదాం పొంచివుందన్నారు. ఆ కంపెనీల నుండి వచ్చే వ్యర్థాలతో చూదర్గూడ గ్రామం నాశనం కావడం కాయంగా కనబడుతుందన్నారు. ఆ మురికి నారు ఫిరంగి నాలా ద్వారా చెరువుల్లో, కుంటలో కలిసి మురికి కూపాలుగా మారి మనుషులు, పశుపక్షాదులు జీవించే వీలులేకుండ ప్రమాదం పొంచివుందన్నారు. ఏదిఏమైనా ఇప్పటికైనా భూకబ్జా దారులపై కఠికమైన చర్యలు చేపట్టి ఫిరంగినాలాను రక్షించాలని సీపీఎం తరపున, చౌదర్గూడ గ్రామ ప్రజల తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



# డిజిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ బలోపేతంలో శ్రీలంకకు తోడ్పడుతున్న భారతదేశం

హైదరాబాద్, మేజర్ న్యూస్ : శ్రీలంక కోసం డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ (డిపిఐ)ని అభివృద్ధి చేయడంలో భారతదేశం ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది. పొరుగు దేశం యొక్క డిజిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ను బలోపేతం చేయడానికి శ్రీలంకలోని భారత హైకమిషన్ సాంకేతిక మంత్రిత్వ శాఖకు మద్దతు ఇస్తోంది.భారత హైకమిషన్, శ్రీలంక సాంకేతిక మంత్రిత్వ శాఖ కలిసి కొలంబోలో నిర్వహించిన డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కాన్ఫరెన్స్, డిజిటల్ పరివర్తనే ముందడుగు వేస్తుందని నొక్కిచెప్పే కీలక తీర్మానాలతో ముగిసింది. భారత హైకమిషన్ సోషల్ మీడియా ప్లాట్ఫామ్ 'ఎక్స్'లో ఈ సమాచారాన్ని పంచుకుంది.డిపిఐ సమావేశం యొక్క ప్రత్యక్ష ప్రసారంలో శ్రీలంక అంతటా విశ్వవిద్యాలయాలు పాల్గొన్నాయి అని భారత హైకమిషన్ తెలిపింది. డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో ఉన్న అవకాశాలను గురించి తెలుసుకోవడానికి ఈ కాన్ఫరెన్స్ విద్యార్థులను ఎనేబుల్ చేసింది, సేవ డెలివరీ, కమ్యూనిటీ సాధికారత, ఆర్థిక ఆవిష్కరణల పరంగా డిపిఐ యొక్క పరివర్తన సంభావ్యతను అర్థం చేసుకోవడానికి ప్రోత్సహించింది.భారతదేశం సాధించిన డిజిటల్ విజయాలను చూసి ముగ్ధులయిన శ్రీలంక అధ్యక్షుడు రాణిల్ విక్రమసింఘే గత ఏడాది తన భారత పర్యటన సందర్భంగా శ్రీలంకను డిజిటలైజేషన్ రంగంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రధాని నరేంద్ర మోదీ సహాయం కోరారు. డిపిఐ కాన్ఫరెన్స్ ప్రారంభ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, భారతదేశ డిపిఐని ఆదర్శప్రాయమైన మోడల్గా అభివర్ణించారు. శ్రీలంకకు సహాయం చేసినందుకు భారతదేశానికి కృఎతజ్ఞతలు తెలిపారు. భారత్ డిజిటల్ వ్యూహాలను అవ లంబించడం ద్వారా శ్రీలంక ఎంతో ప్రయోజనం పొందు తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా, శ్రీలంకలోని భారత హైక మిషనర్ సంతోష్ ఝా డిజిటల్ మౌలిక సదు పాయాలను అభివృఎద్ధి చేయడంలో రెండు దేశాల మధ్య సహకార ప్రయత్నాలను నొక్కిచెప్పారు. ఈ సందర్భంగా, భారత హైకమిషన్ 50 శ్రీలంక స్టార్టప్ల కోసం కెపాసిటీ బిల్డింగ్ వరా వ్ను నిర్వహించింది. ఇందులో స్టార్టప్ ఇండియా నిపుణులు డిజిటలైజేషన్ యొక్క ప్రాథమిక విషయాల గురించి శ్రీలంక వ్యవస్థాపకులు, విద్యార్థులకు తెలియజేశారు.భారతదేశం, దాని 'నైబర్హుడ్ ఫస్ట్' విధానంపై పని చేస్తోంది, వివిధ రంగాలలో శ్రీలంకకు సహాయం చేస్తోంది, ఇప్పుడు డిజిటల్ మౌలిక సదుపాయాలు కూడా ఇందులో ఉన్నాయి.



# పీఎఫ్ క్లెయిమ్స్పై గీతమ్లో చర్చాగోష్ఠి







హైదరాబాద్ ,మేజర్ న్యూస్ ప్రతినిధి: భవిష్య నిధి ,క్లెయిమ్ చట్టబద్ధమైన అంశాల పునరావలోకనం పై శుక్రవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లో చర్చాగోష్ఠి కార్యక్రమం జరిగింది. హైదరాబాద్ ఇన్సాల్వెన్సీ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (హెచ్ఐపీఏ) నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీఎఫ్ క్లెయిమ్, ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్ప్సీ కోడ్,2016 (ఐబీసీ)గురించి సవివరంగా చర్చించి, వాటికి పరిష్కార మార్గాలను చూపారు.పటాన్ చెరువు ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్-1 విశాల్ అగర్వాల్ ముఖ్య అతిథిగా పాల్గొనఈ కార్యక్రమంలో,చార్టర్డ్ అకౌంటెంట్, ఇన్సాల్వెన్సీ ప్రొఫెషనల్ మల్లికార్జున్ ప్రారంభోసన్యాసం చేశారు.ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్ స్సీ కోడ్, 2016 (ఐబీసీ) పథకం గురించి కంపెనీ సెక్రటరీ, ఇన్సాల్వెన్సీ ప్రొఫెషనల్ మహదేవ్ తిరునగరి అవగాహన కల్పించారు. ఉద్యోగుల భవిష్య నిధి ప్రభావం గురించి న్యాయవాది, కంపెనీ సెక్రటరీ షేక్ గౌస్ చర్చించారు. పీఎఫ్ క్లెయిమ్ లపై కేసులు, చట్టాలపై కాస్ట్ అకౌంటెంట్,ఇన్సాల్వెన్సీ ప్రొఫెషనల్ ఈఎస్ఎస్ఆర్ మూర్తి అవగాహన కల్పించడమే గాక అందులో ఎదురయ్యే సమస్యలను ఎలా సరిష్కరించుకోవాలో వివరించారు. సహజంగా ఎదురయ్యే సమస్యలు, చట్టాలుపే ఇన్సాల్వెన్సీ ప్రొఫెషనల్, న్యాయవాది హరిప్రసాద్ అవలోకనాన్ని అందించడం ద్వారా ఈ చర్చా గోష్ఠిని ముగించారు. ఈ చర్చాగోష్ఠిలో హెచ్ఐపీఏ సభ్యులు,ఉద్యోగుల భవిష్య నిధి ప్రాంతీయ కార్యాలయం పటాన్ చెరువు, బర్కత్ పుర, మాదాపూర్,కూకట్ పల్లి అధికారులు పాల్గొన్నారు .వారంతా,ఆచరణాత్మక జ్ఞానం, పలు కేసులు, వాటిని పరిష్కరించే విధానాలు, సీఎఫ్ క్లెయిమ్లు వంటి వాటిపై లోతైన అవగాహనను పొందారు.గీతం రెసిడెంట్ డైరక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరించడమే గాక, అందులో పాల్గొన్న వారి విజ్ఞానం, నైపుణ్యాలు పెంపొందించడానికి దోహదపడ్డారు. నేర్చుకోవడం, సహకారం, వృత్తిపరమైన అభివృద్ధికి వేదికగా ఈ చర్చాగోష్ఠి ఉపకరించింది.

# తాగునీటి ఎద్దడికి తావియ్యొద్దు

**మొదటిపేజీ తరువాయి...** అక్కడక్కడ తాగునీటి ఎద్దడి ఉన్నట్లు ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని చెప్పారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ఎలాంటి ఆటంకం లేకుండా రోజు తాగునీటి సరఫరా చేయాలని అధికారాలకు సూచించారు. బోర్లు తవ్వించిన నీళ్లు పడే అవకాశాలు తక్కువ ఉన్నాయని, ఉన్న వనరులను వినియోగించుకోవాలని సూచించారు. మరోవైపు ప్రజలు కూడా సామాజిక బాధ్యతగా తాగునీటిని వృధాచేయకుండా వాడుకోవాలని కోరారు. మరోవైపు చెరువులు, కుంటలు అడుగంటిపోయినందున ఎంపీగా జీవల కోసం గ్రామాల్లో ఉన్న నీటి తొట్టెలను రోజు నింపాలని జిల్లా పంచాయతీ అధికారికి చూసించారు. ఓ వైపు మల్కాజిగిరి లో ప్రచారం చేస్తూనే మరోవైపు ఇక్కపై జిల్లా ప్రజలకు తాగునీటి కష్టాలు రాకుండా అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

# ప్రభుత్వ స్థలం కాపాడేందుకు కలిసి పని చేస్తాం : లతాప్రేమ్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 29) : ప్రభుత్వ స్థలం కాపాడదానికి ప్రయత్నిస్తుంటే పరువు నష్ట దావా వేస్తామని బెదిరిస్తే భయపడేవారు ఎవరూ లేరని 17 వ వార్డు కార్పొరేటర్ ప్రతినిధి లత ప్రేమ్‌గౌడ్ అన్నారు. బీజేఎంసీ నూతన కార్యాలయం పక్కన ఉన్న స్థలం ప్రభుత్వ స్థలం కాదని, సొంత పట్టా భూమి అని జగదీశ్వర్‌గౌడ్‌కు సంబంధించిన స్థలమని చెప్పడం పట్ల వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. శుక్రవారం ఈ మేరకు ఏర్పాటు చేసిన సమావేశంలో కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ స్థలాన్ని కాపాడే వరకు వదిలే ప్రసక్తే లేదని 16 మంది కార్పొరేటర్లు వెల్లడించారు. తమకు సంబంధించిన 16 మంది కార్పొరేటర్లంద రం కలిసి బుధవారం నూతనంగా నిర్మిస్తున్న బీజేఎంసీ కార్యాలయాన్ని సందర్శించామని తెలిపారు. అందులో భాగంగా నూతన భవన నిర్మాణానికి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి 2 ఎకరాల 7 గుంటలు స్థలాన్ని బీజేఎంసీ అధికారులకు అప్పగించారు. కార్యాలయ నిర్మాణానికి ఒక ఎకరం స్థలంలో నిర్మించగా మిగతా స్థలంలో కొద్ది భాగం పార్కింగ్‌కు కేటాయించారన్నారు. మిగతా స్థలంలో మాజీ మేయర్ ప్రైవేట్ వ్యక్తులకు ప్రభుత్వ స్థలాన్ని ధారదత్తం చేశారని స్థానికుల ద్వారా తెలుసుకొని, ఈ విషయాన్ని రెవెన్యూ అధికారులకు తెలుపగా వారు హద్దులను ఏర్పాటు చేశారన్నారు. ఇదిలా ఉంటే ప్రభుత్వ స్థలాన్ని ఖాళీ చేయాలని చూసిన జగదీశ్వర్‌గౌడ్ అనే వ్యక్తి ఇది ప్రభుత్వ స్థలమని ఎలా అంటారని, 16 మంది కార్పొరేటర్లపైన పరువు నష్టం దావా వేస్తామని బెదిరిస్తున్నారని వెల్లడించారు. ప్రభుత్వ స్థలంను కాపాడటం తాము చేసిన తప్పా అని ప్రేమ్‌గౌడ్ ప్రశ్నించారు. సోమవారం లోగా ప్రభుత్వ స్థలాన్ని అధికారులు కాపాడలేకపోతే తమకు సంబంధించిన 16 మంది కార్పొరేటర్లు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, కార్పొరేటర్లు తలారి చంద్రశేఖర్, రవీందర్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, ప్రశాంత్ నాయక్, బుర్ర బూపాల్‌గౌడ్, ముద్దం రాము, అస్లాంబిన్, నాయకులు గోపాల్ ముదిరాజ్, సయ్యద్ ఖాజా, రాజిరెడ్డి, నాగుల నరేందర్, సంగారెడ్డి, షాపురం టింకురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యేసుక్రీస్తు ప్రాణత్యాగం ద్వారా పాపమునకు విడుదల

**-నూతన అపొస్తులిక చర్చి ప్రిస్తులు సిమోన్, నర్సింలు**



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 29) : యేసుక్రీస్తు శరీరము ఒక్కరియే అర్పించబడుట చేత ఆ చిత్తమును బట్టి మనము పరిశుద్ధ పర్చబడియున్నామని దామరిగిద్ద నూతన అపోస్తులిక క్రిస్ట్ బోధ సిమోన్ తెలిపారు. గ్రామంలోని నూతన అపోస్తులిక చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మంచి శుక్రవారం యొక్క విశిష్టతను వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మంచి శుక్రవారం అంటే పాపము అనే ధాన్యం నుడి విడుదల ఇచ్చాదని తెలిపారు. యేసుక్రీస్తు అన్యాయపు తీర్పునొంది సిలువ మీద ప్రాణత్యాగం చేయడం ద్వారా ప్రపంచ మానవాళికి మోక్షం లభించిందన్నారు. ఎవరైనా పాపం పోవాలని ఎద్ల యొక్కయు, మేకల యొక్క రక్తము పాపములను తీసివేయుట అసాధ్యమన్నారు. ఏ పాపం లేకుండా పుట్టిన యేసుక్రీస్తును స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో డీకన్లు బోధ సామెల్, బోధ పవన్‌కుమార్, బోధ రవి, సంఘ యువకులు దప్పు రాజు, దప్పు మహేందర్, బోధ ప్రకాష్, బోధ ప్రసాద్, కె.నరేందర్, బోధ జగన్, బోధ నవీన్, టి.ప్రసాద్, టి.మోయబ్, బోధ యేసేపు, బోధ సునీల్, బోధ మనోహర్, బోధ సాయికుమార్, బోధ ప్రభాస్, సంఘస్తులు తదితరులు ఉన్నారు.

## ఏసుక్రీస్తు సిలువ యాగంతోనే మానవాళికి పాప విముక్తి

- కుర్మిద్ద ఎంబీ కర్మేల్ చర్చ్ పాస్టర్ కె.దినాకర్
- కుర్మిద్దలో భక్తి,శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు



యాచారం మేజర్ న్యూస్( మార్చి29 ) : ఏసుక్రీస్తు సిలువ యాగంతోనే మానవాళికి పాప విముక్తి కలిగిందని కుర్మిద్ద ఎంబీ కర్మేల్ చర్చ్ పాస్టర్ కె. దినాకర్ అన్నారు. గుడ్ ఫ్రై డేను పురస్కరించుకుని యాచారం మండల పరిధిలోని కుర్మిద్ద గ్రామంలోకి ఎంబీ కర్మేల్ చర్చిలో శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ కె. దినాకర్ మాట్లాడుతూ... ఎంతో అద్భుతంగా జరువుకుంటున్న గుడ్ ఫ్రైడే ఏసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటల ద్వారా క్షమాగుణం, బాధ్యత, ప్రేమ, పాపవ్యప్పుకోలు, దయాగుణాలు అలవర్చుకోవాలని తెలిపారు. పాపుల కోసమే ఏసుక్రీస్తు జన్మించి సిలువలో రక్తం చిందించి ప్రాణాలర్పించినట్లు తెలిపారు. పాపపు జీవితాన్ని వదిలి క్రీస్తు చూపిన మార్గంలో నడిచిన పరలోకం చేరాలని బోధించారు. ఏసుక్రీస్తు మానవాళిపై చూపిన ప్రేమ, త్యాగము, అందరూ గ్రహించి సాటి మనుషులను కూడా అలాగే ప్రేమతో చూడాలన్నారు. ఏసుక్రీస్తు మానవాళి రక్షణ కొరకు సిలువపై తన విలువైన రక్తము చిందించి పరమాపదించిన రోజునే ప్రపంచమంతా గుడ్ ఫ్రైడేగా జరుపుకుంటున్నారు. దైవ కుమారుడు, కరుణామయుడు, ఏసుక్రీస్తు మానవాళి పాపాల నుంచి విముక్తి చేయబడ్డదానికి త్యాగానికి ప్రతీక ఏసుక్రీస్తు అని కొనియాడారు. ఏసుక్రీస్తు సిలువ త్యాగాన్ని గుర్తు చేసుకోవడమే గుడ్ ఫ్రైడే అని అన్నారు. అనంతరం ప్రజలందరికీ గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో తెగిపడ్డ విద్యుత్ వైర్లు.. త్రుటిలో తప్పిన ప్రమాదం

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 29 )ఆమనగల్లు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో విద్యుత్ వైరు తెగి పడడంతో త్రుటిలో ప్రమాదం తప్పింది. మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లే దారిలో విద్యుత్ దీపాల కోసం కరెంటు సరఫరా చేసే ఎల్టి లైను చెట్ల రాపిడి వల్ల ఒక్కసారిగా షార్ట్ సర్క్యూట్ కు గురై కింద పడిపోయింది. ఆ సమయంలో ఆ దారిపై ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది వెంటనే అక్కడున్న స్థానికులు ఆమనగల్లు కరెంట్ ఏఈ సీతారాములకు ఫోన్ ద్వారా సమాచారం అందివ్వగా వెంటనే విద్యుత్ సిబ్బంది భాను, రమేష్ ను అక్కడికి పంపించి విద్యుత్ సరఫరా నిలువుదల చేశారు. అనంతరం రోడ్డుపై పడి ఉన్న విద్యుత్ వైర్ ను తొలగించారు.

## నూతన ఫర్నిచర్ షాప్‌ను ప్రారంభించిన అందెల శ్రీరాములు యాదవ్



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 29): ఫర్నిచర్ షాప్ ను ప్రారంభించిన అందెల శ్రీరాములు యాదవ్. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామంలో నూతన ఫర్నిచర్ షాపు ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... నూతనంగా ఏర్పడుతున్న కాలనీల ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు చేసిన ఫర్నిచర్ యజమాన్యాన్ని అభినందించారు. ఫర్నిచర్ యజమాన్యం విచ్చేసిన అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో 9వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, సహ దుకాణ యజమానులు బిజెపి కార్యకర్తలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రారెడ్డినగర్ కాలనీలో డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులు చేపట్టాలి

**మాజీ వార్డు సభ్యులు మహమ్మద్ షా నవాజ్**



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 29) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ 11 వ వార్డు పరిధిలోని ఇంద్రారెడ్డినగర్ కాలనీలో డ్రైనేజీ, సీసీ రోడ్లు పనులను చేపట్టాలని కమిషనర్‌ను మాజీ వార్డు సభ్యులు మహమ్మద్ షా నవాజ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పొరేషన్ పరిధిలోని ఇంద్రారెడ్డినగర్ కాలనీలో భూగర్భ డ్రైనేజీ సీసీ రోడ్లు లేక స్థానిక ప్రజలు నరకయాతన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికంగా ఉన్న కార్పొరేటర్ నాలుగున్నర సంవత్సరాలు కావస్తున్నా ఈ ప్రాంతాన్ని పట్టించుకోకపోవడం వల్ల ఇక్కడ నివసించే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని గుర్తు చేశారు. ఈ ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ లేని కారణంగా ఎక్కడ చూసినా రోడ్లపై మురుగునీరు ప్రవహిస్తుందని తెలిపారు. దీంతో పాటు రంజాన్ పండుగ సమీపిస్తుండటంతో ఈ రోడ్డు మార్గం నుంచే ఈద్గాకు ముస్లిం సోదరులు వెళ్తున్నారన్నారు. కార్పొరేషన్ అధికారులు వెంటనే స్పందించి ఇంద్రారెడ్డినగర్ కాలనీలో సమస్యలను పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 29) : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.శంకర్, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల జోన్ కార్యదర్శి బి.అరుణ్ అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల జోన్ ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.శంకర్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యారంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనే చందంగా విద్యారంగ సమస్యలు ఉన్నాయని, వెంటనే విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలన్నారు. గత ప్రభుత్వం కాలయాపన చేసిన విధంగా ప్రస్తుత ప్రభుత్వం విడుదల చేయకుండా మాటల వరకే పరిమితం అయ్యిందన్నారు. స్కాలర్‌షిప్, ఫీజు రియింబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులను కాలేజీ యాజమాన్యాలు తీవ్రమైన ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు. కావున వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా విద్యాసంవత్సరం ప్రారంభం కాకముందే అడ్మిషన్లు ప్రారంభిస్తున్నాయని, ఇలాంటి విద్యాసంస్థలపై ప్రభుత్వం వెంటనే విచారణచేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లావ్యాప్తంగా ఉద్యమాలు చేపడుతామన్నారు. అనంతరం చేవెళ్ల జోన్‌కమిటీని ఎన్నుకోడం జరిగింది. అధ్యక్షులుగా శ్రీను, కార్యదర్శిగా అరుణ్‌ల ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా సాయి, యశ్వంత్, సాయిఅక్షిత్, సహాయకార్యదర్శులుగా చందు, శివ, విఘ్నేష్, శివప్రసాద్‌లు ఉన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా రఘు పుట్టిన రోజు



మణికొండ, మేజర్ న్యూస్ (మార్చి 29): మణికొండ బిఆర్ఎస్ నాయకులు గుట్టమీద రఘు పుట్టిన రోజు సందర్భంగా మణికొండ మున్సిపల్‌లోని ఘనంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామక్రిష్టారెడ్డి, మహమ్మద్ బషీర్, శ్రీరాములు, కౌన్సిలర్ వసంత్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి శ్రీ రామలింగేశ్వర స్వామి
# బ్రహ్మోత్సవాలు

● ఉత్సవాలకు ముస్తాబైన ఆలయం
● అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన నిర్వాహకులు

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 29):కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామ సమీపంలో కొలువై ఉన్న పాంబండ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం మహిమాన్విత క్షేత్రంగా ఏకశిలా పర్వతంగా వెలుగొందుతున్నది. చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు కోర్కెలు తీర్చే స్వామిగా భక్తుల పూజలందుకుంటున్నాడు. ఈ స్వామి బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ఏప్రిల్ 9వ తేదీ వరకు జరుపనున్నారు. బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు దేవాలయ కమిటీ సభ్యులు, అధికారులు చర్యలు తీసుకున్నారు. ప్రతి సంవత్సరం ఉగాదికి 11 రోజులపాటు నిర్వహించే రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భక్తులు లక్షల సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించు కుంటారు. ప్రతి సంవత్సరం రెండు పర్యాయాలు ఈ బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. శ్రావణమాసం చివరి సోమవారం మూడు రోజులు, ఉగాదికి ముందు 11 రోజుల పాటు అంగరంగ వైభవంగా జరుపుతారు. కుల్కచర్ల గ్రామం నుంచి పాంబండ దేవాలయానికి 2 కిలోమీటర్ల దూరంలో ఈఆలయం ఉంది.

**★ఆలయ విశిష్టత....**

బండవెల్కిచర్ల సమీపంలో ఉన్న పాంబండ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానానికి ఘనీయమైన చరిత్ర ఉంది. సుమారు కిలోమీటర్ వరకు కుల్కచర్ల నుంచి పాంబండ వరకు రాతిబండ ఉంది. ఈ బండ పాములా వంకరలు తిరిగి ఉంది. దేవాలయ వెనుక భాగం పాము నాలుకలా కనిపిస్తుంది.గతంలో పాము బండమధ్యలో నుంచి వెళ్లడం వల్ల బండ రెండుగా చీలిపోయిందని పలువురు పేర్కొంటున్నారు. పాము రాతిగా మారిందని అందువల్ల ఈ బండకు పాముబండ అని కాలక్రమేనా పాంబండగా రూపాంతరం చెందిందని పూరాణాలు చెబుతున్నాయి. ఈ బండను పాంబండ ఏకశిలా పర్వతంగా కూడా ప్రస్తుతం పిలుస్తున్నారు. త్రేతాయుగంలో సీతను ఎత్తికెళ్లిన రావణుడిని సంహరించిన రాముడు హత్యాపాప విమోచనం కోసం కోటి లింగాలను స్థాపించాలని బ్రహ్మర్షులు శ్రీరామునికి సూచిస్తారు. దీంతో రాముడు కోటి లింగాల స్థాపించడానికి పూనుకుంటాడు. అందులో భాగంగానే వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం పాంబండపైన రాముడు స్వయంగా లింగాన్ని ప్రతిష్ఠించి,పూజ చేసినట్లు పురాణాలు చెబుతున్నాయి. రాముడు పాంబండపై కొన్నాళ్లు గడిపాడని, నిత్యం శివుడికి పూజ చేసే రాముడు లింగమూర్తిని స్వయంగా ప్రతిష్ఠించి,పూజలు చేశారని పూరాణాల్లో చెబుతున్నారు.

**★గుండం(కోనేరు)విశిష్టత....**

పాంబండపై ఉన్న గుండంలో నీటికి చాలా ప్రాముఖ్యత ఉన్నది. భక్తులు సైతం గుండం నీటిని విశిష్ఠతగలదిగా విశ్వసిస్థారు. అంతపెద్ద బండ మద్యలో వెలసిన ఈ కోనేరులో ఎల్లప్పుడూ నీరు పుష్కలంగా ఉంటుంది. శ్రీరాముడు స్వయంగా లింగాన్ని ప్రతిష్ఠించినప్పుడు లింగాన్ని అబిషేకించడానికి నీరు అవసరమైన సమయంలో తన బాణంతో బండపై గుండాన్ని సృష్ఠించి ఆ నీటితో అబిశేకం చేశారని పురాణాలు చెప్తున్నాయి. అందుకే ఈ గుండం ఎప్పుడూ ఎండిపోదు.ఈ గుండంలో స్నానం చేస్తే దీర్ఘకాలిక వ్యాదులు నయం అవుతాయని పోలాల్లో, పశువులపై, ఇళ్లపై ఈ నీటిని చల్లడం వల్ల ఎలాంటి అరిష్టాలైనా తోలగిపోతాయని ప్రజల నమ్మకం.

**★ప్రతి ఏడాది పెరుగుతున్న పుట్టులింగం....**

బండ వెనుకభాగంలో పుట్టులింగం గుడి ఉండగా, ఈ పుట్టులింగం ప్రతి ఏడాది కొంచెం కొంచెం పెరుగుతుందని భక్తుల విశ్వాసం.ఆలయం పక్కనే భ్రమరాంబదేవీ, ఆంజనేయస్వామిఆలయాలు ఉన్నాయి.ఆలయం ముందుభాగంలో నవగ్రహాలను ప్రతిష్ఠించారు. శకటోత్సవం, రథోత్సవం, అగ్నిగుండాలు, వివిధ రకాల సేవలు స్వామి వారికి వైభవంగా జరుపుతారు. గతంలో రామప్ప అనే ముని అక్కడే తపస్సు చేసి అక్కడే సమాధి అయ్యారని పెద్దలు చెబుతారు. ఆయన సమాధి కూడా ఉంది. ప్రతి పౌర్ణమికి అన్నదానం చేస్తారు.పాంబండపై ఉన్న గుండానికి చాలావిశిష్టతఉంది.శ్రీ రాముడు ప్రతిష్టించిన శివలింగానికి అభిషేకం చేయడానికి నీటికోసం బండపై బాణాన్ని సంధించి ఆ నీటితో అభిషేకించేవాడని,ఇందులో నీరు ఏకకాలంలో నైనా నిండుగా ఉంటుంది. చుట్టుపక్కల గ్రామాల వారు గుండం నీటిని తమ పొలాల్లో చల్లుకుంటారు. పరిగి నుంచి మహబూబ్‌నగర్ వెళ్లే బస్సులు,కోస్గి నుంచి కుల్కచర్ల మీదుగా షాద్‌నగర్ వెళ్లే బస్సుల్లో బ్రహ్మోత్సవాలకు భక్తులు చేరుకోవచ్చు.

**★బ్రహ్మోత్సవాల పూజా కార్యక్రమాలు...**

30న గణపతి హోమం, ద్వజారోహణం, పుణ్యావాచనము, కలశస్థాపన, ఋుత్వికపూజ, స్వామి వారి ఆలయ అర్చకుల ఇంటి నుండి పాంబండ గుట్ట పైకి వచ్చుట సాయంత్రం పల్లకి సేవ, హారతి, 31న రుద్ర హోమం నిర్వహించబడును, 1న శకటోత్సవం (బండ్లు తిరుగుట) సాయంత్రం పల్లకి సేవ, హారతి2,3 వ తేదీన పల్లకి సేవ, హారతి 4న, పార్వతి పరమేశ్వరుల కళ్యాణ ఉత్సవం, రాత్రికి రథోత్సవం5,6న హారతి, 7న రాత్రికి అగ్నిగుండాలు, నిరంతరం భజనలు, 8న సర్వదర్శనం9న స్వామివారిని గ్రామమునకు వెళ్ళుట గ్రామములో పంచాంగ శ్రవణ ఉత్సవాలతో ముగింపు.



ఆలయంలో కొలువైన శివలింగం.

**భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు పూర్తి :ఆలయ చైర్మన్ నర్సమ్మ రాములు**



శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామిబ్రహ్మోత్సవాలను భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నాము భక్తులకు ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాము. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి.

**వైభవంగా నిర్వహిస్తాం : ఆలయ కార్యనిర్వహక అధికారి సుధాకర్**



శ్రీ పాంబండ రామలింగేశ్వర ఆలయంలో రెండు పర్యాయాలు ఉత్పవాలను వైభవంగా నిర్వహిస్తాము. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిచేశాం.



ముస్తాబైన ఆలయం.



బండపైన కోనేరు.

# శివాలయ అభివృద్ధికి కృషి

● పరిగి,తాండూరు ఎమ్మెల్యేలు రాంమ్మోహన్ రెడ్డి,మనోహర్ రెడ్డి



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న నాయకులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 29):
కుల్కచర్ల మండల కేంద్రంలోని నిర్మిస్తున్న శివాలయ అభివృద్ధికి కృషి చేస్తామని స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని నిర్మిస్తున్న శివాలయం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆలయం చుట్టూ ప్రహరీ నిర్మించేందుకు 10 లక్షల రూపాయలు మంజూరు చేస్తామన్నారు. అదేవిధంగా ఆలయముకు వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా 10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తామని నిర్వాహకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు, ఎంపిటిసి ఆనందం, ఆలయ నిర్వహకులు చంద్రయ్య, చంద్రకాంత్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే...



దైవ సందేశాన్ని ఇస్తున్న పాస్టర్.

కోటపల్లి,మేజర్‌న్యూస్(మార్చి29):కోటపల్లి మండల కేంద్రంలోని చర్చిలో శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా భక్తులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఉదయం 11 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ప్రార్థనలు కొనసాగాయి ఈ సందర్భంగా పాస్టర్ దైవ సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా పాస్టర్ మాట్లాడుతూ... పాపుల పరిరక్షణ కోసమే లోక రక్షకుడు యేసయ్య సిలువ మోయబడ్డాడని అన్నారు చుట్టుపక్కల నుంచి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్చి నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక ప్రార్థనలు భక్తులు.

# పోలెపల్లి ఎల్లమ్మను దర్శించుకున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 29): కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలంలోని పోలెపల్లి ఎల్లమ్మ దేవతను యూత్ కాంగ్రెస్ తాలూకా నాయకులు రెడ్డి శ్రీనివాస్, సింగర్ నర్సింహులు, పి.నాగరాజ్, కె.నర్సిములు, దర్శించుకున్నారు. ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ జయరాములు రెడ్డి శ్రీనివాస్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాములు, వెంకటేశ్‌గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



యూత్ కాంగ్రెస్ తాలూకా అధ్యక్షుడు రెడ్డి శ్రీనివా స్‌ను సన్మానిస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ జయరాములు

# సంప్రదాయ దుస్తులకు భలే గిరాకీ ఆసక్తి చూపుతున్న యువత







జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్29):రంజాన్ పండుగ సమీపించడంతోపాత బస్తీలో దుస్తుల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి.యువత ఎక్కువగా సంప్రదాయ దుస్తులైన కుర్తా పైజామా, పఠానీలను ఇష్టపడుతున్నారు. యువత మోడ్రన్ డ్రస్లకు స్వస్తి చెప్పి సంప్రదాయ దుస్తులైన కుర్తా పైజామాలపై మోజు పెంచుకుంటున్నారు. నెత్తిన టోపీ తెల్లటి కుర్తా పైజామా ధరించి ఐదు పూటలా నమాజులు ఆచరిస్తున్నారు. ముఖ్యంగా రంజాన్ పర్వదినాలలో చిన్న పెద్దా తేడా లేకుండా అన్ని వయసుల వారు తెల్లటి కుర్తా, పైజామాలనే ధరిం చడానికి ఎక్కువ ఆసక్తి చూపిస్తుంటారు. దీంతో దుకాణాలలో కుర్తా పైజామాల అమ్మకాలు ఎక్కు వగా సాగుతుంటాయి. యువత ఆసక్తికి అనుగు ణంగా ఇప్పుడు కొత్త కొత్త రకాల కుర్తా పైజామాలు అందుబాటులోకి వచ్చాయి. ఇన్నాళ్లుగా జీన్స్ ప్యాంటు పైన కూడా ధరించేందుకు వీలుగా షార్ట్ కుర్తాలు, పఠాని, అఫ్గానీ కుర్తా పైజామా, షిపాన్, లెనిన్ తోపాటు షేర్వాణీలు అందుబాటులో ఉండేవి. వాటికితోడు ప్రస్తుతం మరిన్ని కొత్తమోడళ్లు మార్కెట్లో లభిస్తున్నాయి ప్రస్తుతం కోటు ను పోలిఉండే సద్ ఫ్యాషన్ అయింది.ఎన్నో వెరైటీలు...రంజాన్ కోసం స్వదేశీ సంప్రదాయ దుస్తులే కాకుండా పాకిస్తానీ, గల్ఫ్ దేశాల సంప్రదాయ డిజైన్లు సైతం మార్కెట్లో పోటీపడుతున్నారు. బిడ్, థ్రెడ్, హ్యాండ్ వర్క్, ఎంబ్రాయిడరీతో ఆకర్షణీయమైన రంగులతో ముస్తాబైన పఠానీ సూట్ల ధగధగలు, హుందాతనాన్నిచ్చే 'సద్'లు యువతను కట్టిపడే స్తున్నాయి. డార్క్. స్కై బ్లూ, ముదురు ఆకుపచ్చ, ఎరుపు, క్రీమ్, తెలుపు రంగు సిల్క్, కాటన్ దుస్తు లతో డిజైన్చేసిన సంప్రదాయపు దుస్తులు ఆకట్టు కుంటున్నాయి. వాస్కోట్లు, బార్డర్లు, గోల్డెన్ థ్రెడ్ వర్క్, యాంటిక్ బిడ్లతో వేసిన సున్నితమైన డిజైన్ల మధ్యలో పొదిగిన కృత్రిమ రత్నాలు, ఎంబ్రాయిడరీ తళుక్కుమనే బూటాలతో యాంటెక్ డిజైన్లను అద్దు కుని యువతరాన్ని కట్టిపడేస్తున్నాయి. చిన్నారుల్ని సైతం ఆకట్టుకునే కొత్త తరహా దుస్తుల్లో ప్రధానంగా పండగ వేళ ప్రత్యేకతను సంతరించుకుంటున్నాయి. మరికొంత మంది తమకు నచ్చిన డిజైన్లలో దుస్తులు తీసుకొని దర్జీల వద్ద కుట్టించుకుంటున్నారు. యువత అభిరుచికి అనుగుణంగా వందలాది వెరై టీలు అందుబాటులో ఉంచామని మదీనా చౌరస్తా లోని 'మగ్దూమ్ బ్రదర్స్' నిర్వాహకులు తెలిపారు.దుస్తుల విషయంలో రొటీన్కు భిన్నంగా పండు గల సీజన్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు.కుర్తా పైజమాలు వేయి నుంచి పది వేలు, చిన్న పిల్లలకు ఆరు వందల నుంచి 3000 వరకు, 4000 నుంచి 60 వేల వరకు పెండ్లి లకు షేర్వని 50 వేల నుంచి నాలుగు లక్షల వరకు, అటార్నీ షూట్లో 1500 నుంచి 4 వేల వరకు, జ్యోతి పూరి 4000 నుంచి 15 వేల వరకు విక్రస్తున్నట్లు షాపుల నిర్వాహకులు అబేద్, హమేద్, లు తెలిపారు.

# ఏసు మార్గం ఆచరణీయం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 29) ఏసు మార్గం ఆచరణీయమని ప్రతి ఒక్కరూ ఏసుప్రభు చూపినసన్మార్గంలో పయనించాలని చర్చి ఫాదర్ భూక్య లక్ష్మణ్ నాయక్ సూచించారు. శుక్రవారం ఆమనగల్లు పట్టణంలోని ఎంభిచర్చ్.ఇమ్మానియేల్ బంజారా బైబిల్ సంఘం ఆధ్వర్యంలో చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలను మండలంలోని వివిధ గ్రామాల చర్చిలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ యేసు క్రీస్తు మరణం ద్వారా సర్వ మానవాళికి రక్షణ, విమోచన, శాంతి, సమాధానం వచ్చిందని చెప్పారు. కార్యక్రమంలో వివిధసంఘుల పాస్టర్స్. సంఘు సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా టీడీపీ పార్టీ ఆవిర్భావ వేడుకలు



గండిపేట్, మేజర్న్యూస్ (మార్చి 29) : తెలుగుదేశం పార్టీ పేదల పార్టీ అని టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కే.తామోదన్‌రావు, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ టీడీపీ పార్టీ కన్వీనర్ రఘురాజ్‌గౌడ్‌లు అన్నారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలను కార్పోరేషన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ పార్టీని ఆవిష్కరించారు. అనంతరం వారుమాట్లాడుతూ.. టీడీపీ హయాంలోనే రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరిగిందన్నారు. నాడు ఎన్టీఆర్ స్థాపించిన టీడీపీని చంద్రబాబునాయుడు ఎంతో ఉత్సాహంగా ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పార్టీ బలోపేతానికి శ్రమించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి మల్లికార్జున, నార్సింగ్ మున్సిపల్ కే.శ్రీనివాస్‌రెడ్డి, రమేష్‌చారి, గోపాల్, కే.కిరణ్‌కుమార్, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గూడెఉ రాఘువులు తదితరులు పాల్గొన్నారు.

# టెట్ పరీక్ష ఫీజు తగ్గించాలని

## - బీజేవైఎం జిల్లా ప్రోటోకాల్ సెల్ కన్వీనర్ శశిధర్



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (మార్చి 29): టెట్ పరీక్ష ఫీజు తగ్గించాలని బీజేవైఎం జిల్లా ప్రోటోకాల్ సెల్ కన్వీనర్ కంబాలపల్లి శశిధర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ టెట్ పరీక్ష ఫీజు అధికంగా పెంచడం వల్ల నిరుద్యోగులపై అధిక భారం పడుతుందని ప్రభుత్వం తక్షణమే పరీక్ష ఫీజు తగ్గించాలని తెలపారు. గతంలో ఒక పేపర్ రాస్తే 200 లేదా ,రెండు పేపర్లు రాస్తే 300 ఉండేదని కానీ ఇప్పుడు ఒక్క పేపర్ రాస్తే ఛ1000 లేదా రెండు పేపర్లు రాస్తే 2000 ఫీజు పెట్టడం సరికాదని అన్నారు. ఇప్పుడు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో ప్రవేశపెట్టినటువంటి యొక్క పరీక్ష ఫీజులు తగ్గించి తక్కువ ఫీజుతో పోటీ పరీక్షలు నిర్వహిస్తామని హామీ ఇచ్చారని. కానీ ఎన్నికల్లో హామీలకు విరుద్ధంగా టెట్ పరీక్షా అధిక ఫీజు పెట్టడం ఎంతవరకు సమాజసమని అన్నారు. లక్షలాదిమంది నిరుద్యోగులు ఈ యొక్క పరీక్షకు సన్నద్ధమవుతున్నారని ఇప్పటికే బీఆర్ఎస్ ప్రభుత్వంలో అధిక ఫీజు కట్టి కోచింగ్ తీసుకొని పరీక్షల్లో అవకతవకల వల్ల నిరుద్యోగులు అంతా ఆర్థిక భారంతో ఉన్నారని ఆవేద వ్యక్తం చేస్తున్నారని తెలిపారు టెట్ పరీక్ష ఫీజు దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో పాత ఫీజు తీసుకోవాలని అదేవిధంగా పరీక్ష సెంటర్లు కూడా నిరుద్యోగులకు అందుబాటులో ఉండే విధంగా సెంటర్ల సంఖ్య పెంచాలని దీనివల్ల నిరుద్యోగులకు పట్ల ప్రయాణ భారం తగ్గుతుందని ఒక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు.

# గురుకుల పాఠశాలలో అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి : ప్రిన్సిపల్ కుకుంట్ల యాదయ్య



యాచారం మేజర్ న్యూస్ (మార్చి 29): తెలంగాణ సాంఘిక సంక్షేమ కులవిద్యాలయాలలో 6 7 8 9 తరగతులలో ఖాళీలుగా ఉన్నాయని వాటిని భర్తీ చేయుటకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తులు చేసు కోవాలని ప్రిన్సిపల్ కూకుంట్ల యాదయ్య ఒక ప్రకటనలో శుక్ర వారం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి మార్చి 23 చివరి తేదీ ఉండగా.. మార్చి 30 వరకు పొడిగించడం జరిగిందన్నారు. ఈ ప్రవేశ పరీక్ష తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సూచించబడిన పరీక్ష కేంద్రాలలో ఏప్రిల్ 21 ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మీకు అందుబాటులో ఉన్న గురుకుల విద్య పాఠశాలలో ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకోవాలని కోరారు.



గండిపేట్, మేజర్న్యూస్ (మార్చి 29) : ధాత్రి కాలనీలో ఎస్ఎంఆర్ కన్‌స్ట్రక్షన్స్ సంస్థకు చెందిన కార్మికుల వసతి గృహాల కారణంగా చుట్టుపక్కల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఓంనగర్ కాలనీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మన్నె నవీన్ ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేఎంసీ పరిధిలోని ధాత్రి కాలనీలోని ఎస్ఎంఆర్ కన్‌స్ట్రక్షన్ సంస్థకు సంబంధించిన కార్మికుల వసతి గృహాల కారణంగా చుట్టుపక్కల ఉన్న ధాత్రి కాలనీ, ఓంనగర్ కాలనీ, ద్వారకామాయి కాలనీ, హర్షిత వెంచర్ సుమారు 15 కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఎస్ఎంఆర్ సంస్థలో పని చేసే కార్మికులు ఉండటానికి ఆ సంస్థ 100 షెడ్లు వేశారన్నారు. ఈ షెడ్లలో నివసించే కార్మికులు బహిరంగంగా మలమూత్ర విసర్జన చేయడం వల్ల చుట్టుపక్కల కాలనీవాసులకు దుర్గంధ వాసనలు వస్తున్నాయని, దీంతో పాటు దోమలు విజృంభిస్తున్నాయని అన్నారు. అందులో పని చేసే కార్మికులు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ జూదమాడుతూ స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఈ విషయాన్ని కార్పోరేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. ప్రజలకు ఇబ్బందులు కలుగుతుంటే కార్పోరేషన్ అధికారులు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా బీజేఎంసీ కమిషనర్ దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు.

# నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్29):11కేవి ఫీడర్ మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పహాడీ షరీఫ్ ఏఈ ఎల్.వి.సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. దేవేందర్ నగర్ కాలనీ, రంగనాయకుల కాలనీ, పహాడీ షరీఫ్ దర్గా, అభూ షేర్ కాలనీ, ఆల్ అజీమ్ కాలనీ పరిసర ప్రాంతాలలో ఉదయం 7:30గంటల నుండి 8 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు.

# నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 29): విరాట్ నగర్లో విద్యుత్తు సౌకర్యం ఉదయం ఆరు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నేడు విద్యుత్ సరఫరా ఉండదని ఒక ప్రకటనలో ఏఈ తెలిపారు. శనివారం నాడు విరాట్ నగర్ పరిధిలోని సత్యసాయి కాలనీ దాసరి నారాయణ నగర్ జిల్లెల్లగూడ కమలానగర్ ప్రాంతాలలో విద్యుత్ సౌకర్యం ఉండదని అదేవిధంగా నంది హిల్స్ పరిధిలో ఉదయం ఏడు గంటల నుండి రాత్రి 7 గంటల 30 నిమిషాల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, తో పాటు నంది హిల్స్, నాగార్జున కాలనీ శివగంగా ప్రశాంతి హిల్స్ ప్రాంతాలలో అదేవిధంగా పదకొండు కె.వి ఫీడర్ పరిధిలో ఉదయం 8 నుండి 9 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. శ్రీ శ్రీ హోమ్స్ రాజీవ్ గృహకల్ప మధురానగర్ వైయస్సార్ కాలనీ విశాఖ నగర్ ఆర్వీఎస్ కాలనీ వసంత విహార్ న్యూ తిరుమల నగర్ న్యూ మారుతి నగర్ ప్రాంతాలలో విద్యుత్ సౌకర్యం ఉండదని పెరిగిన చెట్లను కొట్టివేయడం నూతన కనెక్షన్లు ఇవ్వడం వలన విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏఈ నాగిరెడ్డి తెలిపారు. పలు కాలనీవాసులు ప్రజలు విద్యుత్ అధికారులకు సహకరించాలని కోరారు.

# ఇవి మోడీ ఎన్నికలు కావు..దేశ ప్రజల ఎన్నికలు

## - మోడీ చొరవతోనే గ్రామాల అభివృద్ధి - చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి







హైదరాబాద్ మేజర్ న్యూస్: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీకి ఓటు వేసి మూడోసారి నరేంద్ర మోదీని ప్రధానమంత్రి చేద్దామని చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. బిజెపి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి ప్రజా ఆశీర్వాద యాత్ర శుక్రవారం పరిగి, రంగాపూర్ మండలాల్లోని పలు గ్రామాలలో కొనసాగింది. ఈ యాత్ర అనేక ప్రాంతాల మీదుగా పరిగి, రంగాపూర్ మండలాల్లోకి ప్రవేశించింది. వివేకానంద విగ్రహం పరిగి మండలం నుంచి ప్రారంభమై, కొడంగల్ సర్కిల్ మీదిగా కొనసాగింది. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిని పలకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...కేసీఆర్ పాలనపై ప్రజలు విశ్వాసం కోల్పోయిన కారణంగానే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని దుయ్యబట్టారు. రానున్న కాలంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసేది ఏమీ లేదని పేర్కొన్నారు. దేశ ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి 400 సీట్లు రావడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చునులో విఫలమవుతున్నారని మండిపడ్డారు. దేశ అభివృద్ధి పథంలో మరింత దూసుకెళ్లాలంటే నరేంద్ర మోడీని మూడవసారి ప్రధానిగా ఎన్నుకోవాలని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను బొంద పెట్టాలని అన్నారు. బీజేపీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మనకు ఉచిత బియ్యం ఇచ్చేది మోదీ, రైతులకు ఎరువులు ఇచ్చేది కూడా మోదీ కాబట్టి దేశంలో రైతులు మోది వల్లనే సంతోషంగా ఉన్నారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలకు అభ్యర్థులు కరివయ్యారని అన్నారు. ఇతర పార్టీల నుండి అరువు తెచ్చుకుని నిలబెట్టుకుంటున్నారని ఎద్దేవ చేశారు. మోడీని చూసి ఓటేయండి నాకు కాదు నాకు ఓటేస్తే మోడీకి వేసినట్టే అని ప్రజలు చెప్పుకుంటూ ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రజ యాత్రలో నాకు కడుపు నిండినంత సంతోశంగా ఉందన్నారు నేను ఎప్పుడు ప్రజలోన్నే ఉంటానన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో కుటుంబ పాలనలే కొనసాగుతున్నాయని ఆరోపించారు.

ఇవి మోదీ ఎన్నికలు కావు..దేశ ప్రజల ఎన్నికలు..

వచ్చే పార్లమెంట్ ఎన్నికలు తెలంగాణకు సంబంధించినవి కావు..దేశానికి సంబంధించిన ఎన్నికలని చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ప్రజలంతా నరేంద్రమోదీని ఆశీర్వదించాలని కోరారు. మన పిల్లల కోసం,దేశం కోసం,దేశ భవిష్యత్తు కోసం మోదీని ఎన్నుకోవాలని సూచించారు. అమలు కాని హామీలతో కాంగ్రెస్ ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపిస్తున్నారు. దేశాభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్న నరేంద్ర మోదీ వచ్చే ఎన్నికల్లో విజయం సాధించి మళ్లీ ప్రధాన మంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఐదు కిలోల బియ్యం ఉచితంగా అందిస్తున్నారని, ఆయుష్మాన్ భారత్, పీఎం కిసాన్ పథకం,పేదలకు ఇంటి నిర్మాణంతో పాటు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్న విషయాన్ని విజయ సంకల్ప యాత్రలో ఆయన ప్రజలకు వివరిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ 17 స్థానాల్లో విజయ ఢంకా మోగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణతో పాటు దేశమంతా మోదీయే మరోసారి ప్రధాన మంత్రిగా కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. మోదీ తెలంగాణ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని చెప్పారు. మరో వైపు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపైన తీవ్రంగా మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందని ధ్వజమెత్తారు. ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలను ఓట్లు అడుగుతారని నిలదీశారు.

# ఈవెంట్ ఇండస్ట్రీ వృత్తి నైపుణ్యంతో పని చేయాలి : ఈవెంట్ నీడ్జ్ ప్రారంభోత్సవంలో జయేష్ రంజన్



హైదరాబాద్ మేజర్ న్యూస్: ఈవెంట్ ఇండస్ట్రీ వృత్తి నైపుణ్యంతో పని చేయాల్సిన అవసరం ఉందని తెలంగాణ ఐటీ, ఐ సీ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్ తెలిపారు. ఈవెంట్ ప్లానింగ్ కోసం ఏర్పాటైన గేమ్ ఛేంజర్ ప్లాట్‌ఫారమ్ 'ఈవెంట్ నీడ్జ్'ను టీ హబ్ లో ఆయన లాంచనంగా ప్రారంభించారు. ఇది కొంపల్లి డేటా సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కు చెందినది. ఈ విప్లవాత్మక ఆన్‌లైన్ మార్కెట్ ప్లేస్ సమగ్ర సేకరణకర్తగా పని చేస్తుంది. ఇది రెంటల్స్, సేల్స్ వెండర్‌లతో వినియోగదారులను కనెక్ట్ చేస్తుంది. అన్ని రకాల సేవలు ఒకే పైకప్పు కింద ఉంటాయి. ఈ కార్యక్రమానికి టీ హబ్ సీవోవో అనీష్ ఆంథోనీ, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఎంఎస్ఎంఈ డైరెక్టర్ జనరల్ ఎస్ గ్లోరీ స్వరూప, టీసీఈఐ అధ్యక్షుడు బలరాం బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా జయేష్ రంజన్ మాట్లాడుతూ మెరుగైన ప్రణాళికతో మెరుగైన అమలుతో అంచనాలకు తగ్గట్టు శాస్త్రీయంగా అంచనా వేయాలన్నారు. ఈవెంట్ ఏదైనా నిర్దిష్ట బడ్జెట్‌తో కచ్చితంగా ప్లాన్ చేయగలగలన్నారు. నిర్దిష్ట బడ్జెట్‌లో ఈవెంట్ చేస్తామని ఏజెన్సీలు హామీ ఇవ్వగలగలన్నారు. ఈ ఇండస్ట్రీకి మెరుగైన సంస్థ, మెరుగైన వృత్తి నైపుణ్యం అవసరమన్నారు. టెక్నాలజీ సవాళ్లను అధిగమించగలదని చెప్పారు. ఈ ఇండస్ట్రీ వ్యవస్థీకృత విధానంలో గొప్ప మార్పును తీసుకురాగలదని ఆశాభావం వ్యక్తం చేశారు. టెక్నాలజీపై పట్టు పెంచుకోవడం టీసీఈఐ వంటి ఈవెంట్ ఇండస్ట్రీ అసోసియేషన్‌ల బాధ్యత అన్నారు. టెక్నాలజీకి ప్రాచుర్యం పెంచడం, అసోసియేషన్‌లోని ప్రతి సభ్యుడు అర్థం చేసుకోవడం, వర్తింపజేయడం అవసరమన్నారు. హైదరాబాద్ నుంచి ఇటువంటిది అభివృద్ధి చెందడంతో పాటు మరిన్ని నగరాలకు తీసుకెళ్తున్నందుకు సంతోషిస్తున్నానని తెలిపారు. ప్రభుత్వం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటుందన్నారు. క్రియాశీల వినియోగదారులుగా ఉంటామని చెప్పారు.ఈ సందర్భంగా ఈవెంట్ నీడ్జ్ - కొంపల్లి డేటా సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్రాండ్ ఎండీ సీఈవో జ్యోత్స్న కొంపల్లి మాట్లాడుతూ ఈవెంట్ నీడ్జ్ అనేది ఈవెంట్ ప్రణాళిక, సర్వీసెస్, ప్రొడక్ట్స్ సహా ఈవెంట్ అవసరాల గమ్యస్థానంగా ఉంటుందన్నారు. అది కార్పొరేట్ సమావేశాలు కావచ్చు, వివాహ వేడుకలు కావచ్చు, సామాజిక కార్యక్రమాలు కావచ్చు, కమ్యూనిటీ సమావేశాలు కావచ్చు అది ఏదైనా సులభంగా చేయొచ్చన్నారు. హైదరాబాద్, విశాఖపట్నం, బెంగళూరులో ఉన్న 4000 మంది విక్రేతలు, పది వేల మందిని ఆకట్టుకునే నెట్‌వర్క్‌తో, ఈ ప్లాట్‌ఫారమ్ 50 సేవా వర్గాలలో 30 రకాల ఈవెంట్‌లను అందిస్తుందని చెప్పారు.ఈవెంట్ నీడ్జ్‌లో విశ్వసనీయ విక్రేతల విస్తృత నెట్‌వర్క్‌ను వినియోగదారులు పొందుతారని తెలిపారు. క్యాటరర్ల నుంచి డెకరేటర్ల వరకు, ఆడియో విజువల్ పరికరాల అద్దెల నుంచి వేదిక బుకింగ్ వరకు ఈవెంట్ నీడ్జ్ సాటిలేని విశ్వసనీయత, నాణ్యతతో ఈవెంట్‌ను అమలు చేయడంలో ప్రతి అవసరాన్ని తీరుస్తుందని తెలిపారు. ఈవెంట్ నీడ్జ్ కస్టమర్ సెంట్రిక్ విధానంపై నడుస్తుందన్నారు.

## సొల్యూషన్స్3 ఎక్స్ అనుకూలమైన స్టడీ ని అందించడానికి సిపిసి పరీక్షలో స్టెల్లార్ స్కోర్ ఎంతగానో ఉపయోగపడుతుంది

హైదరాబాద్ మేజర్ న్యూస్: సంప్రదాయ విద్య నుండి డైనమిక్ హెల్త్‌కేర్ రంగానికి మారడం చాలా మంది గ్రాడ్యుయేట్ లకు, ముఖ్యంగా వైద్యరంగం లో గణనీయమైన సవాలుగా ఉంది. నైపుణ్యం కలిగిన వైద్య కోడర్‌ల కోసం డిమాండ్ ఎక్కువగా ఉంది, అయినప్పటికీ ప్రస్తుత శిక్షణ ల్యాండ్‌స్కేప్ తరచుగా తక్కువగా ఉంటుంది, సరిపోని నైపుణ్యాలు విచ్ఛిన్నమైన జ్ఞానాన్ని అందిస్తోంది. సొల్యూషన్స్3ఎక్స్ ఏ ఇతర మాదిరిగా కాకుండా రెండు నెలల మెడికల్ కోడింగ్ ప్రోగ్రామ్‌ను అందిస్తుంది. కేవలం పాఠ్య పుస్తక సిద్ధాంతంపై ఆధారపడే బదులు, సొల్యూషన్స్ 3ఎక్స్ ప్రయోగశాల అనుభవం ఇంటరాక్టివ్ లెర్నింగ్‌కు ప్రాధాన్యతనిస్తుంది.విద్యార్థులు పరిశ్రమ నిపుణుల నుండి మార్గదర్శకత్వం పొందుతూ వాస్తవ ప్రపంచ దృశ్యాలను పరిష్కరిస్తూ అనుకరణ ఆరోగ్య సంరక్షణ సెట్టింగ్‌లలోకి ప్రవేశిస్తారు. అనుభవజ్ఞులైన ఆరోగ్య సంరక్షణ నిపుణులచే సూక్ష్మంగా రూపొందించబడిన, పాఠ్యాంశాలు గ్రాడ్యుయేట్‌లు ధృవీకరణ పొందడమే కాకుండా వారి కెరీర్‌లో రాణించడానికి పూర్తిగా ప్రోత్సాహని అందిస్తుంది. 2022లో సమీవుల్లా మహ్మద్ ముత్తుకుమరన్ గాంధీ, తెలంగాణాలోని హైదరాబాద్‌లో స్థాపించిన సొల్యూషన్స్ 3ఎక్స్, యుఎస్ హెల్త్‌కేర్ సెక్టార్‌లో విశ్వసనీయ శిక్షణ భాగస్వామిగా మారింది. ఆరోగ్య సంరక్షణ శిక్షణలో ప్రత్యేకత, ఇది అమెరికన్ అకాడమీ ఆఫ్ ప్రొఫెషనల్ కోడర్స్, అమెరికన్ హెల్త్ ఇన్ఫర్మేషన్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ రెండింటితో అనుబంధించబడిన ఏకైక శిక్షణా సంస్థ. కేవలం రెండు సంవత్సరాలలో, సొల్యూషన్స్ 3 ఎక్స్ యూ ఎస్ హెల్త్‌కేర్ శిక్షణలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న సంస్థలలో ఒకటిగా మారింది. యూఎస్ భారతదేశంలోని వైద్యులు ఆసుపత్రుల కోసం ఆదాయ చక్ర సేవలను అందించే 10కి పైగా ప్రధాన సంస్థలతో స్థాపించబడిన భాగస్వా మ్యాలతో, సొల్యూషన్స్ 3 ఎక్స్ పరిశ్రమలో ఒక్కటి.సొల్యూషన్స్ 3ఎక్స్‌ని వేరుగా ఉంచేది దాని ప్రత్యేకమైన రిమోట్ శిక్షణ మోడల్, ఇది భారతదేశంలోని విద్యార్థులకు మాత్రమే కాకుండా యూఎస్ మధ్యప్రాచ్య దేశాలకు కూడా దాని పరిధిని విస్తరిస్తుంది. ఇటీవలి విజయగాథల్లో యూ ఎస్-ఆధారిత విద్యార్థి రిమోట్ శిక్షణ పొందిన తర్వాత సీపీసీ పరీక్షలో ఆకట్టుకునే 95% స్కోర్‌ను సాధించడం, ధృవీకరణ పొందిన రెండు వారాల్లో ప్రతిష్టాత్మకమైన ఉద్యోగాన్ని పొందడం. సొల్యూషన్స్ 3 ఎక్స్ భారతదేశం లోని అనేక కళాశాలలు విశ్వ విద్యాలయాలతో సహకరించింది, గత రెండేళ్లలో 15 ఎంఓయూ లపై సంతకం చేసింది, విద్యార్థుల కెరీర్‌లో పురోగతి ఉద్యోగ నియామకాలకు భరోసా ఇస్తుంది. ఇంటరాక్టివ్ లెర్నింగ్ గేమిఫికేషన్ వంటి వినూత్న అభ్యాస పద్ధతులను ఉపయోగించి, సొల్యూషన్స్3ఎక్స్ ఇటీవల 80 మంది విద్యార్థులు తమ సర్టిఫికేషన్ పరీక్షలను విజయవంతంగా క్లియర్ చేయడంలో సహాయపడింది. ఇంకా, ఉద్యోగ నియామక సహాయంతో పాటు అర్హులైన విద్యార్థులకు ఉచిత అధునాతన కోర్సులను అందించడం ద్వారా విద్య పట్ల వారి నిబద్ధత స్పష్టంగా కనిపిస్తుంది.

## ఎంఎస్ ఎంఈలకు మెరుగైన ఫైనాన్స్ అవకాశాలు అందిస్తున్న ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్



హైదరాబాద్ మేజర్ న్యూస్ : ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ప్రముఖ సప్లై చైన్ ఫైనాన్స్ సొల్యూషన్స్ ప్రొవైడర్ అయిన వీఫిన్ సొల్యూషన్స్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఏర్పరచుకుంది. ఈ భాగస్వామ్యం ఎంఎస్ ఎంఈ ల వర్కింగ్ క్యాపిటల్ అవసరాలకు అనుగుణంగా సమగ్రమైన సప్లై చైన్ ఫైనాన్స్ సొల్యూషన్‌లను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.ఈ భాగస్వామ్యం ఉజ్జీవన్ ని వీఫిన్ ప్లాట్‌ఫారమ్‌ని ఉపయోగించుకునేలా చేస్తుంది, ఇది సప్లై చైన్ ఫైనాన్సింగ్ కోసం పూర్తి పరిష్కారాలను అందిస్తుంది. ఇది సరఫరాదారు మరియు విక్రేత ఆన్‌బోర్డింగ్, లోన్ ఆరిజినేషన్ సొల్యూషన్ ఉపయోగించి క్రెడిట్ అండర్‌రైటింగ్, లోన్ మేనేజ్‌మెంట్ సొల్యూషన్ ద్వారా లావాదేవీ నిర్వహణ మరియు అపరాధ నిర్వహణ పరిష్కారం ద్వారా నిర్వహించబడే సేకరణలను కలిగి ఉంటుంది. అదనంగా, వీఫిన్ యొక్క రిపోర్టింగ్ బిజినెస్ ఇంటెలిజెన్స్ సొల్యూషన్ సప్లై చైన్ ఫైనాన్స్ ఆఫర్‌ల ప్రభావాన్ని మరింత మెరుగుపరచడానికి సమగ్ర విశ్లేషణ సామర్థ్యాలను అందిస్తుంది. సెక్టార్‌పై కమిటీ 2019 నివేదిక ప్రకారం ఈ రంగంలో మొత్తం క్రెడిట్ గ్యాప్ రూ. 20-25 లక్షల కోట్లు మరొక పరిశ్రమ నివేదిక ప్రకారం, భారతదేశంలోని 64 మిలియన్లకు పైగా ఎంఎస్ ఎంఈ లలో, కేవలం 14 శాతం మాత్రమే క్రెడిట్ యాక్సెస్‌ను కలిగి ఉన్నాయి. రాబోయే సంవత్సరాల్లో దేశంలోని ఎంఎస్ ఎంఈ ల సంఖ్య 6.3 కోట్ల నుండి సుమారు 7.5 కోట్లకు పెరుగుతుందని అంచనా వేయబడింది, ఇది 2.5 శాతం అంచనా వేసిన వద్ద వృద్ధి చెందుతుంది. ఈ సందర్భంగా వీఫిన్ సొల్యూషన్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజా దేబ్‌నాథ్,మాట్లాడుతూ , వీఫిన్‌తో వారి ప్రయాణాన్ని స్వీకరించిన ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ మా విస్తరిస్తున్న ఖాతాదారుల జాబితాలో చేరినందుకు మేము సంతోషిస్తున్నాము. ఉజ్జీవన్ వంటి ఆర్థిక సంస్థలు ఇందులో కీలక పాత్ర పోషిస్తున్నాయి. పర్యావరణ వ్యవస్థను విస్తరించడం, దేశవ్యాప్తంగా సేవలందించని మరియు తక్కువ సేవలందించని వినియోగదారులను చేరుకోవడం కీలకమైనవి. కలిసి, మేము ల్యాండ్‌స్కేప్‌ను మెరుగుపరచడమే కాకుండా, మన ఆర్థిక వ్యవస్థలోని అత్యంత అట్టడుగు వర్గాలకు కూడా చేరుకునేలా సమగ్ర వృద్ధిని ప్రోత్సహించడానికి కూడా మేము సిద్ధంగా ఉన్నాము. అని అన్నారు.

